తిరంగా ఎగరంగా!

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు

శనివారం 16 ఆగస్టు 2025 | 5





కాకినాడలో జెండా వందనం చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

కాకినాడ



తూర్పుగోదావరి



కోనసీమ



అల్లూరి జిల్లా

మదిమదిలో దేశభక్తి ఉప్పొంగింది.. జైహింద్.. జైహింద్ నినాదాలతో మార్మోగింది.. వినువీధిలో మువ్వన్నెల జెండాను చూస్తూ జనం మురిసిపోయారు.. మరికొంతమంది తమ గుండెలపై జెండాను మోస్తూ గర్వంగా ఫీలయ్యారు.. ఎక్కడ చూసినా.. ఎటు చూసినా జనం మువ్వన్నెల సందడిలో మునిగితేలారు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 79వ స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా కేంద్రంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జెండాను ఎగురవేశారు. తూర్పుగోదావరి జిల్లాలో మంత్రి కందుల దుర్గేష్, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో మంత్రి వాసంశెట్టి సుభాష్, అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలెక్టర్ దినేష్‌కుమార్ జెండా ఎగురవేశారు.

వికసిత్ భారతే లక్ష్యంగా యువత

ముందుకు సాగాలి







స్వాతంత్ర్య వేడుకల్లో పోలీసు కవాతును పరిశీలిస్తున్న మంత్రి సుభాష్, పక్కన కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ కృష్ణారావు.. కవాతు.. జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మంత్రి

- జిల్లాలో విజయవంతంగా సూపర్‌సిక్స్ పథకాల అమలు
- అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో అధికారుల కృషి భేష్
- కోటిపల్లి - నర్సాపురం రైల్వే లైన్ ఎలైన్‌మెంట్ కోసం ఉమ్మడి సర్వే
- రూ.42 కోట్లతో జీఎంసీ బాలయోగి స్టేడియం అభివృద్ధికి ప్రణాళిక
- మత్స్యకారుల కోసం ఎన్నో సంక్షేమ పథకాల అమలు
- జిల్లా అభివృద్ధిపై ప్రసంగించిన కార్మిక శాఖా మంత్రి సుభాష్
- స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ పతాకం ఆవిష్కరణ
- గౌరవ వందనాన్ని స్వీకరించిన మంత్రి, కలెక్టర్, ఎస్పీ
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన.. సాంస్కృతిక కార్యక్రమాలు
- జిల్లాలో 74 విభాగాల్లో 340 మంది ఉద్యోగులకు పురస్కారాలు

అమలాపురం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): 2047 నాటికి దేశాన్ని వికసిత్ భారత్‌గా, అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న ప్రభుత్వ దార్శనికతను ప్రతిబింబించేలా శక్తివంతమైన దేశంగా సృష్టించేందుకు ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సహకారానికి అద్భుత మేధాసంపతితో విలువైన మానవవనరులను కీలకంగా చేసి భావిభారత పౌరులైన చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సమష్టి కృషితో ముందుకు వెళ్లినప్పుడే దీనిని సాధించగలమన్నారు. దీనిలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల అమలులో సమర్థవంతమైన పాలన ద్వారా వాటిని అమలుచేసి ప్రజలకు చేరువ చేయడం జరుగుతోందన్నారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ ఉచిత సిలిండర్ల పంపిణీ, పౌరులకు వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు అందుబాటులోకి, ప్రజల భాగస్వామ్యంతో ఆర్థిక అసమానతలు తొలగించే లక్ష్యంగా పీ-4 పథకం, విద్యార్థుల కోసం తల్లికి వందనం, ఆకలితీర్చే అన్నక్యాంటీన్ పునరుద్ధరణ, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్‌కింద రూ.20 వేలు సాయం, మెగా డీఎస్సీ అమలుతోపాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంలో భాగంగా స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా ప్రజాజనరంజకమైన పథకాలతో ప్రభుత్వ సుపరిపాలన అందిస్తోందని మంత్రి సుభాష్ అన్నారు. జిల్లా కేంద్రమైన అమలాపురంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో శుక్రవారం జరిగిన 79 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగం చేశారు. తొలుత మంత్రి సుభాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, ఎస్పీ బి.కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ నిషాంతిలు పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తరువాత ప్రత్యేక వాహనంలో పోలీసుల కవాతును మంత్రి సుభాష్ స్వీకరించారు. పోలీసు బ్యాండుతో పాటు రిజర్వుడు పోలీసులు, ఎన్‌సీసీ, స్కౌట్ విద్యార్థులు త్రివిధ దళాల నుంచి మంత్రి వాహనంలో వెళ్లి గౌరవ వందనం స్వీకరించారు. మంత్రి వెంట ఎస్పీ, కలెక్టర్ ఉన్నారు. శాంతి కపోతాలను మంత్రితో పాటు అతిథులు ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లోని 8,348 మంది విద్యార్థులకు ప్రభుత్వ ప రంగా ఇన్సురెన్స్ సౌ కర్యం కల్పించామని, జిల్లాలో 93 కిలోమీటర్ల సముద్ర తీరప్రాంతంలో



12 తీర ప్రాంత గ్రామాలను సముద్రపు నాచు తయారీకి ఎంపికచేసి శిక్షణ కూడా పూర్తిచేశామని, కరవాక గ్రామంలో సముద్రపు నాచు ఉత్పత్తి తయారీ కొనసాగుతోందని మంత్రి చెప్పారు. 57 కిలోమీటర్ల కోటిపల్లి- నర్సాపురం రైల్వేలైన్ ఏర్పాటుపై అభ్యంతరాలను తొలగించిన రెవెన్యూ, రైల్వే సిబ్బందితో ఎలైన్‌మెంట్ ఎంపిక కోసం జాయింట్ సర్వే చేపట్టి భూసేకరణ చేపట్టేందుకు నిర్ణయించామన్నారు. కొబ్బరి తోటల్లో కోకో సాగును 1000 ఎకరాల విస్తీర్ణంలో పెంచడానికి మూడేళ్ల కాల పరిమితితో ఉపాధి హామీ పథకం అనుసంధానం ద్వారా కార్యక్రమం చేపట్టామని, మలికిపురం మండలం గొల్లపాలెం, కేశనపల్లి గ్రామాల్లో మట్టిపీతల హేచరీ ఏర్పాటు కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయించి అక్కడ అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో 52,178 కౌలు రైతులకు రుణ అర్హతకార్డులు జారీ చేశామని, 521 వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను, 32 డ్రోన్లను సరఫరా చేశామన్నారు. ఖరీఫ్ పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా 1.34 లక్షల మందికి రూ.91 కోట్లు పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. కొబ్బరి అభివృద్ధి సంస్థ ద్వారా కొబ్బరి తోటల పునరుద్ధరణకు హెక్టారుకు రూ.53 వేలు అందిస్తున్నామన్నారు. అంతర్వేదిపల్లిపాలెంలో రూ.30 కోట్లు, అల్లవరం మండలం ఓడలరేవులో రూ.5కోట్లతో ఫిషింగ్ హర్బర్ల అభివృద్ధి జరుగుతోందని మంత్రి తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ.1650 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు మంజూరు చేశామన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కేంద్రం ద్వారా విదేశాలకు వెళ్లి మోసపోతున్నవారిని ఇప్పటివరకూ 13మందిని సురక్షితంగా తప్పించడంతోపాటు గల్ఫ్‌దేశంలో చనిపోయిన రెండు మృతదేహాలను స్వస్థలాలకు తీసుకువచ్చామన్నారు. అలాగే జీఎంసీ బాలయోగి క్రీడాప్రాంగణం అభివృద్ధి కోసం రూ.42 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్పీ బి.కృష్ణారావు, జేసీ టి.నిషాంతి, ఆర్డీవోలు కె.మాధవి, పి.శ్రీకర్, డి.అఖిల పాల్గొన్నారు. పోలీసుల కవాతు స్వీకరణ అనంతరం జిల్లాలో వివిధ శాఖలు రూపకల్పనచేసిన శకటాలను పరిశీలించారు.



పురస్కారాలు అందుకుంటున్న ఎన్వీ ప్రసాదరావు, గొల్ల రమేష్, ఎస్.మధుసూదన్, బి.రాము, డాక్టర్ ఎం.దుర్గారావుదొర, పీఎస్ సురేష్‌కుమార్, పి.రామకృష్ణారెడ్డి, కేశవవర్మ, ఎ.ఉదయభాస్కర్, బీవీ రమణ, కె.మాధవి, అన్యం రాంబాబు, పీవీ శ్రీనివాసరావు, బొజ్జ రాజు

జిల్లాలో ఉత్తమ సేవా

పురస్కారం గ్రహీతలు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, వివిధ విభాగాల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. 74 విభాగాల్లో 340 మంది ఉద్యోగులకు మంత్రి వాసంశెట్టి సుభాష్, కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, ఎస్పీ బి.కృష్ణారావులు ప్రశంసాపత్రాలను అందజేశారు. జిల్లాస్థాయిలో జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు, సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ పి.శ్రీనివాసరావు, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కె.వెంకట్రావు, జిల్లా సప్లయి ఆఫీసర్ ఆకుల ఉదయభాస్కర్, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, జిల్లా అగ్నిమాప అధికారి సారథి, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం.శ్రీనివాసరావు, ఫారెస్ట్ ఆఫీసర్ ఎంవీ.ప్రసాదరావు, ఉద్యానశాఖ జిల్లా అధికారి బీవీ రమణ, లీడ్‌బ్యాంక్ మేనేజర్ పీవీఆర్కే వర్మ, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.దుర్గారావుదొర, పంచాయతీరాజ్ ఎస్ఈ పి.రామకృష్ణారెడ్డి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎంబీఎస్ శంకరరావు, ఆర్అండ్‌బీ ఈఈ బి.రాము, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి పీఎస్ సురేష్‌కుమార్, జిల్లా మేనేజర్ గొల్ల రమేష్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పీఎస్ రమేష్, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శాంతికుమారి, అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం ఆర్డీవోలు కె.మాధవి, పి.శ్రీకర్, డి.అఖిల ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.



సాంస్కృతిక ప్రదర్శన





అన్న క్యాంటీన్ శకటం.. వాడపల్లి వెంకన్న శకటం

ఆకట్టుకున్న శకటాలు.. పీ4కు ప్రథమ స్థానం

స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రత్యేక శకటాలు ఆకట్టుకున్నాయి. 14 శకటాలు ఈ ప్రదర్శనలో ఉంచారు. తొలుత దేవదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయ నమూనాతో శకటం ముందుకు వచ్చింది. ఆ తరువాత వరుసగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో పల్లెపండుగ, హార్టీకల్చర్ ప్లాంటేషన్ శకటం, డీఆర్డీఏ రూపొందించిన లైవ్లీహుడ్ శకటం, ఉద్యాన, వ్యవసాయశాఖలు రూపొందించిన అన్నదాత సుఖీభవ, ప్రకృతి వ్యవసాయ శకటం, విద్యాశాఖ, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో రూపొందించిన తల్లికి వందనం శకటం, జిల్లా ప్రణాళికా విభాగం రూపొందించిన పీ-4 బంగారు కుటుంబం శకటం, పురపాలక శాఖ రూపొందించిన అన్నక్యాంటీను, సివిల్ సప్లయి రూపొందించిన దీపం శకటం, గ్రామవార్డు సచివాలయం జిల్లాశాఖ రూపొందించిన ప్రజల చేతిలో ప్రభుత్వం శకటం, జిల్లా పంచాయతీశాఖ రూపొందించిన స్వచ్ఛరథం, అగ్నిమాపకశాఖ శకటం, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 104, 108 శకటాలు, స్కిల్ డెవలప్‌మెంట్‌లో రూపొందించిన కోనసీమ సెంటర్ మైగ్రేషన్, ఏపీఎస్ఆర్టీసీ రూపొందించిన స్త్రీశక్తి మహిళల ఉచిత బస్సు శకటం ప్రదర్శనలో పాల్గొన్నాయి. ప్రదర్శనలో జిల్లా ప్రణాళికా విభాగం రూపొందించిన పీ4 బంగారు కుటుంబం శకటం ప్రథమస్థానం సాధించింది. అన్న క్యాంటీను శకటం ద్వితీయ, కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ తృతీయ, ప్రజల చేతిలో ప్రభుత్వం నాల్గవ వ్యవసాయ, ఉద్యానశాఖలు రూపొందించిన అన్నదాత సుఖీభవ, ప్రకృతి వ్యవసాయ శకటం 5వ స్థానం దక్కించుకుంది. కాగా జిల్లాలోని 9 పాఠశాలలకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఒక్కో బృందంలోను 20 మంది నుంచి 60 మంది విద్యార్థులతో నిర్వహించిన ఈ ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.



పీ4 శకటం



రామచంద్రపురంలో యానాం వెళ్లే బస్సుకు మంత్రి సుభాష్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలసి మంత్రి, ఆర్డీవో అఖిల తాళ్లపాలెం వరకు ప్రయాణిస్తున్న దృశ్యం

ఫ్రీ బస్సు.. జోష్!

- జిల్లాలో మహిళల ఉచిత బస్సు సర్వీసులు ఆర్భాటంగా ప్రారంభం
- రామచంద్రపురంలో మహిళలతో ప్రయాణించిన మంత్రి సుభాష్
- అమలాపురంలో ఉచిత బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్
- జిల్లావ్యాప్తంగా మహిళల ఉచిత బస్సు సదుపాయం అందుబాటులోకి..



అమలాపురం ఆర్టీసీ డిపోలో మహిళల ఉచిత బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు

అమలాపురం, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్6 హామీల్లో ఒకటైన స్త్రీశక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని శుక్రవారం సాయంత్రం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఆర్భాటంగా ప్రారంభించారు. జిల్లాలోని నాలుగు డిపోల పరిధిలో స్త్రీశక్తి పథకానికి శ్రీకారం చుట్టగా రామచంద్రపురం ఆర్టీసీ డిపోలో కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఉచితబస్సు సౌకర్యాన్ని మహిళల కోసం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం చంద్రబాబు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశారని, దీనిలో భాగంగా మహిళల భద్రత, సంక్షేమం కోసం రాష్ట్రంలో రూ.4,332 కోట్లు కేటాయించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం మహిళలతో కలిసి బస్సులో కొంతదూరం మంత్రి ప్రయాణించారు. ఇక జిల్లా కేంద్రమైన అమలాపురం డిపోలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, జిల్లా ప్రజా రవాణాధికారి ఎస్టీపీ రాఘవకుమార్, డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణమూర్తి, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, బీసీ ఆర్థిక కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రెడ్డి అనంతకుమారి, టీడీపీ నాయకులు మెట్ల రమణబాబు, ఆర్డీవో కె.మాధవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, పట్టణ పురవీధుల్లో పల్లెవెలుగు బస్సులో ప్రయాణించారు. ముమ్మిడివరంలోని విష్ణాలయం సెంటర్‌లో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిరాజు, మండపేట బస్‌స్టాండులో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు బస్సు సర్వీసు ప్రారంభించారు. రావులపాలెం ఆర్టీసీ డిపోలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో శ్రీకర్‌లు పాల్గొని పల్లెవెలుగు బస్సులో ప్రయాణించారు. రాజోలు డిపోలో జనసేన ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మహిళల ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ త్రిరోడ్ జంక్షన్‌లో పల్లెవెలుగు బస్సు సర్వీసులో మహిళ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించారు. ఉచిత బస్సు సర్వీసులు ప్రారంభమైనప్పటికీ శ్రావణ శుక్రవారం, సాయంత్రం వేళ ప్రారంభించడంతో మహిళల రద్దీ పెద్దగా కనబడలేదు.

ప్రైవేటు ఉద్యోగులకు ఎంతో లాభం



ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నా. మహిళా ప్రైవేటు ఉద్యోగులకు ఉచిత బస్సు సదుపాయం ఎంతో లాభదాయకం. ప్రైవేటు సంస్థలో వారికి జీతంలో ఎక్కువ భాగం ఆర్టీసీ, ఇతర ట్రాన్స్‌పోర్టులకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి తప్పింది.

- ఎం.సత్యదుర్గ, కాట్రేనికోన

మహిళలకు చాలా లాభదాయకం



ఉచిత బస్సు సదుపాయం మహిళలకు ఎంతో లాభదాయకం. రాజమహేంద్రవరం నుంచి అమలాపురం వచ్చి వెళ్లాలంటే ఆర్టీసీ బస్సు టిక్కెట్లతోపాటు ఆటోల కోసం ఒక్కో ట్రిప్‌కు రూ.300 ఖర్చు అవుతుంది. ఇకపై ఆ పరిస్థితి ఉండదు.

- కె.చంద్రకళ, రాజమండ్రి

ఉన్నత చదువులకు దోహదం



విద్యార్థినులు ఉన్నత, సాంకేతిక విద్యలను, కంప్యూటర్ కోర్సులను ఇతర ప్రాంతాలకు వెళ్లి నేర్చుకునేందుకు వెసులుబాటు లభించింది. బీకాం కంప్యూటర్స్ పూర్తిచేసి ఉన్నత శిక్షణ కోసం రోజూ ప్రయాణిస్తాను. ఇప్పుడు ఆర్థిక భారం తప్పింది.

- ఆర్. ప్రసన్న, బండారులంక

పెరుగుతోన్న గోదావరి

ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుంచి 2,51,618 క్యూసెక్కుల దిగువకు విడుదల

- 7లో

పెరుగుతోన్న గోదావరి

ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుంచి 2,51,618 క్యూసెక్కుల దిగువకు విడుదల


కాటన్ బ్యారేజ్ నుంచి ప్రవహిస్తున్న వరద నీరు

ధవళేశ్వరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావం కారణంగా కురుస్తున్న వర్షాలతోపాటు ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో గోదావరి స్వల్పంగా పెరుగుతూ ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుంచి 2.29లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి ప్రవహించగా సాయంత్రానికి బ్యారేజీ 175 గేట్లను అరమీటరు మేర ఎత్తి 2,51,618 క్యూసెక్కులను దిగువకు విడిచిపెట్టారు. దీంతో ధవళేశ్వరంగా వద్ద గోదావరి నీటి మట్టం 10.50 అడుగులుగా నమోదయింది. ప్రస్తుతం పరిస్థితుల్లో మరో 30వేల క్యూసెక్కులు వరకు ప్రవాహం పెరిగి ఆపై తగ్గుముఖం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. వ్యవసాయ అవసరాల కోసం కాటన్ బ్యారేజీ నుంచి 3 డెల్టాలకు 3200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువన భద్రాచలం వద్ద స్వల్పంగా పెరుగుతున్న నీటి మట్టం 26.80 అడుగులకు చేరుకుంది.


పోశమ్మ గండి వద్ద పెరుగుతోన్న గోదావరి

వరద నీటిలోనే గండిపోశమ్మ ఆలయం

దేవీపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరికి వరద నీరు చేరి అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో గోదావరి పరివాహక ముంపు ప్రాంతాలైన కొండ మొదలు, నడిపూడి, కచ్చులూరు, తాళ్లూరు, సుద్దకొండ, తెలిపేరు, మంటూరు, మడిపల్లి, అగ్రహారం, మూడపాడు, తోయ్యేరు, పూడిపల్లి తదితర గ్రామాలను అనుకుని ప్రవహిస్తోంది. పుణ్యక్షేత్రమైన స్వయంభూ మాత్రశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వరద నీటిలోనే ఉంది. ఈ వరద ఇలానే కొనసాగితే శనివారం సాయంత్రానికి అమ్మవారి ఆలయ గోపురాన్ని తాకే అవకాశం ఉంది. గత 2 నెలల నుంచి గోదావరి వరద ఆలయాన్ని తాకడంతో అమ్మవారి దర్శనాన్ని ఆలయ అధికారులు నిలుపుదల చేశారు. పాపికొండల విహారయాత్రకు వెళ్లే పర్యాటక బోట్లను వరద ఉధృతంగా ఉండడంతో అధికారులు గతంలోనే నిలిపారు.

సత్యదేవుడికి బస్సు బహూకరణ

రూ.32 లక్షల విలువైన బస్సును అందజేసిన అరబిందో ఫార్మా సంస్థ



అన్నవరంలో ఆలయానికి బస్సును అందజేస్తున్న అరబిందో ప్రతినిదులు

అన్నవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా అన్నవరం సత్యదేవుడి దర్శనానికి విచ్చేసే భక్తులు రత్నగిరి నుంచి సత్యగిరికి ఉచితంగా ప్రయాణం చేసేందుకు అరబిందో ఫార్మా రూ.32 లక్షల విలువైన 42 మంది సిటింగ్ సామర్థ్యం కలిగిన బస్సును శుక్రవారం అందజేశారు. ఆ సంస్థ ప్రతినిధులు ఎం.రామకృష్ణ, జెవిఎస్.రెడ్డి ఈవో వీర్ల సుబ్బారావుకు అందజేశారు. కొండపై ప్రయివేట్ వాహనాల ధరల బాదుడుతో అధికారుల విన్నపానికి ఈ విరాళం అందించినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థప్రతినిదులను ఈవో అభినందించారు. ఈ బస్సును భక్తుల ఉచిత రవాణాకు వినియోగిస్తామని ఆలయ ఈవో తెలిపారు.

త్యాగధనుల స్ఫూర్తితో సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

స్వాతంత్ర్య వేడుకల్లో అల్లూరి కలెక్టర్


పాడేరులో మాట్లాడుతున్న కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్

పాడేరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎందరో త్యాగధనుల స్ఫూర్తితో జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ అన్నారు. స్థానిక తలారిసింగి ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా పీ4 విధానాన్ని అమలు చేయడానికి జిల్లాలో 92,214 నిరుపేద కుటుంబాలను గుర్తించామని, వారికి సహాయం, ప్రోత్సాహం చేసేందుకు మార్గదర్శిల ఎంపిక ప్రక్రియను కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటికే 21,613 కుటుంబాలను దత్తత తీసుకునేందుకు 763 మంది మార్గదర్శిలను గుర్తించామన్నారు. గిరిజన సంక్షేమ విద్యాశాఖ ఆధ్వర్యంలో 61 వేల 13 మంది గిరిజన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు బాలికలకు గుత్తులపుట్టులో, బాలురకు దిగువమోదాపుట్టులో సూపర్-50 పేరిట ప్రత్యేక తరగతులు నిర్వహించామని, టెన్త్‌లో వారంతా 400 పైబడిన మార్కులు సాధించి, చక్కని విద్యా సంస్థల్లో చేరారన్నారు. జిల్లాలో విద్యాలయాల్లోని విద్యా కిట్‌లతోపాటు 1 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న 1,01,170 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధిచేకూరిందన్నారు. అలాగే జిల్లాలో 64 పీహెచ్‌సీలు, పాడేరులోని 200 పడకల ఆస్పత్రి, అరకులోయ, చింతపల్లిలో వంద పడకలు, ముంచంగిపుట్టులో 30 పడకల ఆస్పత్రుల్లో గిరిజనులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. పర్యాటకాభివృద్ధిలో భాగంగా రూ.90 లక్షలతో చాపరాయి జలపాతం వద్ద వివిధ పనులు చేశామన్నారు. కొత్తపల్లి జలపాతాన్ని రూ.10 లక్షలతో, చెరువులవేనం వ్యూపాయింట్‌ను ఎంపీ లాడ్స్ నిధులు రూ.26.5 లక్షలతో అభివృద్ధి చేశామన్నారు. రానున్న నాలుగేళ్లలో కొత్త ఎకో టూరిజం కేంద్రాలు ఏర్పాటుకు రూ.10కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. ముందుగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్‌బర్దార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే.అభిషేక్‌గౌడ, సబ్‌కలెక్టర్ శౌర్యమన్‌పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డీఎఫ్‌వో పీవీ.సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జనసేన నేత వంపూరు గంగులయ్య, అధికారులున్నారు.

రత్నగిరిపై మువ్వన్నెల రెపరెపలు



అన్నవరం దేవస్థానంలో జెండావందనం చేస్తున్న ఈవో సుబ్బారావు, సిబ్బంది

అన్నవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని కాకినాడ జిల్లా అన్నవరం సత్యదేవుడి సన్నిధిలో ఈవో వీర్ల సుబ్బరావు శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎందరో త్యాగదనుల ప్రతిఫలమే దేశస్వాతంత్ర్యమని కొనియాడారు. ప్రతి ఒ క్కరూ దేశసేవకు పాటుపడాలని కోరారు.

డిప్యూటీ సీఎంకు మెమెంటో

కాకినాడ జిల్లా పరేడ్‌లో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్‌ను శుక్రవారం అన్న వరం దేవస్థానం ఈవో సుబ్బారావు సత్యదేవుడి మెమెంటో, ప్రసాదం అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. పరేడ్‌లో స్వామివారి ప్రచారరథం పుష్పాలంకరణపై ప్రశంసించారు.


డిప్యూటీ సీఎం పవన్‌ను సత్కరిస్తున్న ఈవో

అత్యాచారం కేసులో హోంగార్డు అరెస్ట్

14 రోజుల రిమాండ్

ముమ్మిడివరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): అత్యాచారం కేసులో కాట్రేనికోన మండల పోలీసుస్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న బీర నాగరాజును శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్టు ఎస్ఐ డి.జ్వాలాసాగర్ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన పోలీసుస్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న నాగరాజు హైవే మొబైల్ వాహనంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ముమ్మిడివరానికి యువతిని మోసం చేశాడు. పెళ్లికి నిరాకరించడంతో ఆమె ముమ్మిడివరం పోలీసులను ఆశ్రయించింది. ఆ యువతి ఫిర్యాదు మేరకు ముమ్మిడివరం సీఐ ఎం.మోహన్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి శుక్రవారం నాగరాజును అరెస్ట్ చేసి ముమ్మిడివరం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుచగా నాగరాజుకు జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహ్మతుల్లా 14 రోజుల రిమాండ్ విధించినట్టు ఎస్ఐ పేర్కొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి


యువకుడి మృతదేహం

తునిరూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు అనుమానాస్పదంగా మృతిచెందాడు. తుని-గుల్లిపాడు మధ్యలో యువకుడి తలకు బలమైన గాయాలు, కాళ్లు విరిగి మృతిచెంది ఉండడం గమనించిన రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలియలేదని, తెలిసినవారు తుని జీఆర్‌పీ ఎస్ఐ జి.శ్రీనివాసరావును 9491619020లో సంప్రదించాలని కోరారు.

భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

అధికసంఖ్యలో పాల్గొన్న మహిళలు


ద్రాక్షారామలో వ్రతాలు ఆచరిస్తున్న మహిళలు

ద్రాక్షారామ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో శ్రావణ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేలాది మంది మహిళా భక్తులు తరలివచ్చారు. అంచనాలకు మించి భక్తులు తరలిరావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. మహిళలకు దాతల సహకారంతో చీర, జాకెట్టు, వరలక్ష్మి రూపు, ఇతర పూజా సామగ్రి ఉచితంగా అందజేశారు. 2 విడతలుగా వ్రతాలు నిర్వహించారు. వేదికపై వరలక్ష్మీ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఆలయ వేదపండితులు, అర్చకస్వాములు వత్రం నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పందిళ్లలో మహిళలు వ్రతాలు ఆచరించారు. ఆలయ సిబ్బంది సేవలందించారు. కార్యక్రమాన్ని సహాయ కమిషనరు అల్లు వెంకట దుర్గాభవానీ పర్యవేక్షించారు.


సామర్లకోట భీమేశ్వరాలయంలో వ్రతాలు చేస్తున్న మహిళలు

సామర్లకోటలో...

సామర్లకోట, ఆగస్టు 15 (ఆంధ్ర జ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో బాలాత్రిపురసుందరి అమ్మవారి మందిరం ముందు వందలాది మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీవ్రత పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో వేదపండితులు సోమేశ్వరశర్మ, చెరుకూరి రాంబాబు, రాజగోపాలశర్మ, అంజిబాబు, వెంకన్న, వినయ్ వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారి చిత్రపటం ముందు పూజలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ కంటే జగదీష్‌మోహన్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. దాతలు బిక్కిన పరమేశ్వరసాయి సత్యనారాయణ తదితరుల సౌజన్యంతో అమ్మవారి రూపులు, తోరములు, గాజులు, పసుపు, కుంకుమ, తదితర పూజా ద్రవ్యములు అందజేశారు. నిత్యాన్నదాన పథకంలో భాగంగా సుమారు 1500 మంది భక్తులకు ప్రసాదాలను అందజేశారు.

ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో గోకివాడ సర్పంచ్

ఉత్తమ పంచాయతీ అవార్డు స్వీకరణ


కేంద్ర మంత్రి రాజీవ్ రంజాన్ సింగ్, కేంద్ర కార్యదర్శి వివేక్ భరద్వాజ్ నుంచి అవార్డు అందుకున్న సర్పంచ్

పిఠాపురం రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కాకినాడ జిల్లా పిఠాపురం మండలం గోకివాడ సర్పంచ్ కీర్తి హరనాథబాబు పాల్గొన్నారు. ఏపీ నుంచి పది మంది ఉత్తమ సర్పంచ్‌లకు ప్రభుత్వ అతిథులుగా ఎర్రకోట వేడుకల్లో పాల్గొనే అవకాశం లభించగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి హరనాథబాబును ఎంపిక చేశారు. ఎర్రకోట వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఉత్తమ పంచాయతీ అవార్డును కేంద్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి రాజీవ్ రంజాన్ సింగ్, కేంద్ర కార్యదర్శి వివేక్ భరద్వాజ్ నుంచి ఆయన అందుకున్నారు.



బిక్కవోలులో పిచ్చికుక్క స్వైర విహారం

ఎనిమిదిమందికి గాయాలు

బిక్కవోలు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులో శుక్రవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసి ఎనిమిది మందిని కరచింది. వారు వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి ప్రథమ చికిత్స చేయించుకున్నారు. ఇందులో ఆరుగురిని కుక్క తీవ్రంగా కరవడంతో అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పిచ్చికుక్కను స్థానికులు కొట్టి హతమార్చారు.


గ్రామస్తుల చేతిలో హతమైన పిచ్చికుక్క


అనపర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

పిఠాపురంలో హోరాహోరీగా రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

పిఠాపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం పాతబస్టాండు వద్ద గల మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరుగుతున్న పదోవ రాష్ట్రస్థాయి జూనియర్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్, తూర్పుగోదావరి, పిఠాపురం బాస్కెట్‌బాల్ ప్లేయర్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీల్లో రెండో రోజు రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన బాలబాలికల జట్లు తలపడ్డాయి. ఫ్లడ్ లైట్ల వెలుగులో జరుగుతున్న పోటీలను తిలకించేందుకు క్రీడాకారులు భారీగా తరలివచ్చారు. అసోసియేషన్ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు.


పోటీల్లో తలపడుతున్న గుంటూరు, తూర్పుగోదావరి జిల్లా బాలుర జట్లు

నిండుశోకంతో 'అర్బయిన్'

నగరంలో రక్త తర్పణం అర్పించిన ముస్లింలు


ఫీర్‌కు పూజలు చేస్తున్న భక్తులు

మామిడికుదురు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఇమామ్ హుస్సేన్, అతని 72 మంది పరివారం కర్బలా పుణ్యభూమిలో వీరమరణం పొందిన సంఘటనను పురస్కరించుకుని 40 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రతి ఏడాది నిర్వహించే అర్బయిన్ కార్యక్రమం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం నగరంలో శుక్రవారం నిండుశోకంతో జరిగింది. ముస్లింలు హుస్సేన్ హుస్సేన్ అంటూ బ్లేడులు, గొలుసులతో గుండెలు బాదుకుంటూ ఇమామ్ హుస్సేన్, అతని పరివారానికి రక్తతర్పణం అర్పించారు. మంజలే కర్బల నుంచి ఫీర్‌ను తీసి గుర్రంపై ఊరేగిస్తూ మాతం చేస్తూ మంజిలే కర్బలా వరకు ఊరేగింపు నిర్వహించారు. పలువురు భక్తులు ఫీర్‌ను దర్శించుకుని పూజలు చేశారు. నౌహాలు ఆల పిస్తూ ఒంటెలపై హమారీలను ఊరేగించారు. ఈ సందర్భంగా మంజిలే కర్బలా జరిగిన మ జ్లీస్‌లో మత ప్రభోదకుడు కర్బలా పుణ్యభూమిలో ఇమామ్ హుస్సేన్, అతని పరివారం వీరమరణం జరిగిన సంఘటనను భక్తులకు వివరించగా భక్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ వీరమరణం పొందిన వారికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాలన్నీ గురుహే తాజదారే పురాత్ ఆధ్వర్యంలో జరిగాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ప్రసాదం అందించి భోజన సదుపాయాలు కల్పించారు.


రక్తం చిందిస్తున్న ముస్లిం భక్తులు

కోడి పందాలపై దాడులు

14 మంది అరెస్ట్

రూ.3700 నగదు, 3 కోళ్లు, 12 బైకులు స్వాధీనం

అనపర్తి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలం పెడపర్తి శివారులో కోడి పందాల శిబిరంపై శుక్రవారం అనపర్తి పోలీసులు దాడులు నిర్వహించారు. పెడపర్తిలో కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి పందాలు నిర్వహిస్తున్న 14 మం దిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.3700 నగదు, 3 కోళ్ళ, 12 బైకులు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపారు.


పెడపర్తిలో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కుళ్లిన స్థితిలో యువకుడి మృతదేహం

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

రాజమహేంద్రవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం మహాకాళేశ్వర దేవాలయం సమీపంలోని రైతు బజారు వెనుక గోడ పక్కన శుక్రవారం యువకుడి మృతదేహం కుళ్లిన స్థితిలో లభ్యం కావడం కలకలం రేపింది. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రైల్వే స్టేషన్‌లో సమోసాలు అమ్ముకునే సతీశ్‌కుమార్‌గా సంబంధీకులు గుర్తించారని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ శివ గణేశ్ తెలిపారు. వివరాల ప్రకారం.. సతీశ్ కుమార్ (22) ధవళేశ్వరం ఐటీసీఎల్ కాలనీ(వాంబే గృహాలు)లో తల్లిదండ్రులతో కలిసి నివాసం ఉంటున్నాడు. రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో సమోసాలు అమ్ముతుంటాడు. ఈనెల 8న రాత్రి 12.30గంటల సమయంలో టీవీ పెట్టడంతో తండ్రి మందలించాడు. దీంతో కోపంగా ఇంటి నుంచి బయటకు వచ్చేశాడు. తర్వాత బంధువులు 3రోజులు వెతికినా ఫలితం లేకపోవడంతో 11న ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ రోజు రాత్రి ఇంటి నుంచి బయటకు వచ్చేసిన తర్వాత సతీష్ రైల్వేస్టేషను ప్రాంతం నుంచి తెల్ల వారుజామున స్నేహితుడి ఫోనుతో అన్నయ్యకు ఫోన్ చేయగా ఇంటికి వెళ్లిపో అని అన్నయ్య చెప్పా డు. దాంతో ఫోన్ కట్ చేశాడు. కాగా సుమారు 10 అడుగుల ప్రహరీకి అవతల తుప్పల్లోకి సతీష్ మృతదేహం ఉంది. జన సంచారం లేకపోవడంతో ఎవరికీ కనిపించలేదు. దుర్వాసన వస్తుండడంతో స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. దుస్తులు, చెప్పుల ఆధారంగా సతీశ్ అని సం బంధీ కులు గుర్తుపట్టారు. అయితే సతీష్‌పై బెది రించి డబ్బులు దోచుకోవడం వంటి కేసులు వన్‌టౌన్, త్రీటౌన్‌లో ఉన్నాయి. గంజాయి కేసులు కూడా ఉన్నా యని చెప్తున్నారు. సతీశ్ ఇంటి నుంచి బయటకు వచ్చేసి కనబడకుండాపోయిన పోయిన నాటి నుంచీ అతడి స్నేహితులు సతీశ్, సూరి ఆచూకీ కూడా తెలి యడంలేదని స్థానికులు చెప్తున్నారు.



సత్యదేవుడి సన్నిధిలో సినీ దర్శకుడు చందూ మొండేటి పూజలు

అన్నవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం కాకినాడ జిల్లాలో అన్నవరం సత్యదేవుడి సన్నిధిలో శుక్రవారం తండేల్ సినిమా దర్శకుడు చందూ మొండేటి స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు అన్నవరం దేవస్థానం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంటా విష్ణు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆయనకు వేద పండితులు వేదాశీర్వచనం అందించారు.


సత్యదేవుడి దర్శనం అనంతరం చందూ మొండేటి

ఆటో కార్మికుల నిరసన

ముమ్మిడివరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం పట్ల ఆటో కార్మికుల ఉపాధి కరువై రోడ్డున పడే ప్రమాదం ఉందని పేర్కొంటూ వారంత శుక్రవారం నిరసన తెలిపారు. ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కేతా శ్రీను జయంతి

రాజోలు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): తాటిపాకలో కేతా శ్రీను స్వగృహం వద్ద శుక్రవారం 56వ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం శ్రీను భార్య వెంకటలక్ష్మిని నాయకులు పరామర్శించారు. శ్రీను చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. రాజోలు తాలూకా శెట్టిబలిజ సంఘం, టీడీపీ నాయకులు, శ్రీను అభిమానులు పాల్గొన్నారు.

ఎందరో వీరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

- ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- మువ్వన్నెల జెండా రెపరెపలు





మామిడికుదురు: నగరం ఏఎంసీ వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, అమలాపురం బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మలికిపురం: రామరాజులంకలో జాతీయజెండాను ఎగురవేస్తున్న రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

అమలాపురం టౌన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఎందరో వీరుల త్యాగ ఫలమే స్వేచ్ఛా స్వాతంత్ర్యమని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మాజీ జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి, తిక్కిరెడ్డి నేతాజీ, మట్టా మహాలక్ష్మిప్రభాకర్, మంథా ఫణికుమార్,ముత్తాబత్తుల రమణ, రంకిరెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సూర్యనగర్‌లోని జిల్లాపరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం, ఏరియా ఆసుపత్రి వద్ద ఎమ్మెల్యే ఆనందరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. బీజేపీ జిల్లా శాఖ అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో హర్‌ఘర్ తిరంగా జోనల్ ఇన్‌చార్జి నల్లా పవన్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు అయ్యల భాస్కరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు చీకురుమెల్లి శ్రీనివాసరావు, సలాది వీరబాబు, బండి శ్రీనివాస్, యిళ్ల సత్యనారాయణ, చెరుకూరి గోపాలకృష్ణ, బొంతు శివాజీ, సంసాని రత్నకుమార్, పావులూరి వెంకట్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గడియార స్తంభం సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ కన్వీనర్ అయితాబత్తుల సుభాషిణి, పీసీసీ ఉపాధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్, పట్టణశాఖ అధ్యక్షుడు ఒంటెద్దు బాబీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుగ్గ ప్రసాద్, మహ్మద్ షకీల, వస్కా బాబు, పేరి శర్మ, పులుసుగంటి ప్రకాష్ తదితరులు పాల్గొని స్వీట్లు పంచారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సూర్యబలిజ సంఘం అధ్యక్షుడు భాస్కర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. మద్దుల రవినాగేశ్వరరావు, మద్దుల గోపాలకృష్ణ, కాలే సురేష్, పందిరి శ్రీనివాస్, ధరణికోట శ్రీనివాసరావు, భాస్కర్ల రవితేజ తదితరులు పాల్గొన్నారు. కామనగరువు ఆదిత్య స్కూలులో ప్రిన్సిపాల్ రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన వేడుకలకు ఏపీ బాస్కెట్‌బాల్ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎన్.అప్పలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 300మంది విద్యార్థులు జాతీయ పతాకాలు చేతబూని అఖండ భారతావనిగా దర్శనమిచ్చారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట, (ఆంధ్రజ్యోతి): 79వ స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, మార్కెట్‌యార్డులో చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు చినబాబు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ చిరంజీవి, సొసైటీలో చైర్మన్లు అరిగెల సూరిబాబు, అల్లాడ రవి, దొమ్మేటి సురేష్‌లు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. మాచవరం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, పుల్లేటికుర్రులో సర్పంచ్ జల్లి బాలరాజులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమినేతలు పాల్గొన్నారు. తొండవరంలో ఒక చర్చి వద్ద రాష్ట్ర క్రైస్తవ నాయకుడు ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పి.గన్నవరం, (ఆంధ్రజ్యోతి): సమరయోధుల త్యాగఫలంతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరం జనసేన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కూటమి నాయకులతో కలిసి ఆయన జాతీయజెండాను ఎగురవేశారు. పి.గన్నవరం సచివాలయంలో అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగురవేశారు. సాయితేజ, అక్షర పాఠ శాలల్లో ఎమ్మెల్యే జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్యం దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పి.శ్రీపల్లవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గనిశెట్టి నాగలక్ష్మి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బి.శివకృష్ణలు జెండాలను ఆవిష్కరించారు. పి.గన్నవరం ఇరిగేషన్ సబ్‌డివిజన్ కార్యాలయంలో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ జాతీయజెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్యం వేడుకలను మండలంలోని ప్రతి గ్రామంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ బొండాడ నాగమణి, ఇన్‌చార్జ్ ఎంపీడీవో జి.ఉమామహే శ్వరరావు, పి.గన్నవరం ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ చొల్లంగి సత్యనారాయణమూర్తి, సంసాని పెద్దిరాజు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, దొమ్మేటి సాయికృష్ణ, యడ్ల ఏసు, ఏవీఆర్ హనుమాన్, తాటికాయల శ్రీనివాస్, కోట రాజేంద్ర, ప్రసన్నకుమార్, నిమ్మ కాయల శేషయ్య పాల్గొన్నారు.

ముమ్మిడివరం, (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య వేడుకలను ముమ్మిడివరం మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు జరిపారు. ఈసందర్భంగా జరిగిన వేడుకల్లో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా కార్యాలయాల అధికారులు, సచివాలయాల్లో సర్పంచ్‌లు, ట్రేడ్ యూనియన్ల వద్ద నాయకులు జాతీయ పతాకాలు ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. నగర పంచాయతీ కార్యాలయం వద్ద చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ పి.రవివర్మ, ఏఈ కె.శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ వి.భాస్కరరావు, కౌన్సిలర్ సరిపెల్ల రామకృష్ణంరాజులతో పాటు పలువురు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో కోలా గంగాభవానీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో సీహెచ్ లక్ష్మీకల్యాణి, పరిపాలనాధికారి ఎంఎస్‌వీఎస్ శేషగిరిరావు, మండలవిద్యాశాఖాధికారి డి.గౌరీశంకర్, ఏపీవో పి.రామారావు, ఏపీఎం ఆర్.వెంకటరమణ పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ టి.సుభాష్ పతాకాన్ని ఆవిష్కరించగా డిప్యూటీ తహశీల్దార్ బి.గోపాలకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ మేడిద దుర్గాశ్రీనివాస్, ఆర్ఐ కె.రామ్మోహన్, ఎన్టీవో భీమేశ్వరరావు పాల్గొన్నారు. అగ్నిమాపక కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ ఎం.బలరామ్, పోలీసుస్టేషన్ వద్ద సీఐ ఎం.మోహన్‌కుమార్ పతాకాన్ని ఆవిష్కరించగా ఎస్ఐ జ్వాలాసాగర్, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వాసుపత్రి వద్ద సూపరింటెండెంట్ బి.సాయిశృతి పతాకాన్ని ఆవిష్కరించగా వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. గురుకుల పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ శకుంతల, డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకర్, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసన్న, జడ్పీ బాలుర హైస్కూలు వద్ద హెచ్ఎం బి.హనుమంతరావు, బాలికల హైస్కూలు వద్ద హెచ్ఎం సీహెచ్ పరిమళ పతాకాలను ఆవిష్కరించారు. పెన్షనర్ల కార్యాలయంలో రెడ్డి వీరాస్వామి, గాంధీబొమ్మ సెంటర్‌లో శ్రీకృష్ణదేవరాయ, మహిళా జూనియర్ కళాశాల, రావుబహదూర్ రఘుపతి వెంకటరత్నం నాయుడు మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంధం శ్రీరామ్ పతాకాన్ని ఆవిష్కరించగా గణేశుల బ్రహ్మానందం, జగతా సురేష్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ముమ్మిడివరం వాటారు ట్యాంకు వద్ద ఆటోయూనియన్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు పెన్మెత్స జగ్గప్పరాజు పతాకాన్ని ఆవిష్కరించగా అధ్యక్షులు యల్లమిల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ముమ్మిడివరం కోర్టు వద్ద జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహంతుల్లా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాడవాడలా పంద్రాగస్టు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ దంగేటి వీరఅచ్యుతజానకీ రాంబాబు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వీఎస్ దివాకర్, ఎస్ఐ రాజేష్, వ్యవసాయాధికారి గుత్తుల కుమార్‌బాబు, వెలుగు ఏపీఎం అయితాబత్తుల సురేంద్రబాబు, వైద్యాధికారులు లంకే నాగార్జున, లోవసుధ తమ తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సొసైటీ చైర్మన్లు ఆకేటి పెద్ద, చిక్కం ఉమేష్, నిమ్మకాయల సత్యనారాయణమూర్తి, మంచెం బాలకృష్ణ, ఆకుల రామారావు, సాకా రాంబాబు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. భట్టుపాలెం ఏవీఎస్ఎన్ జూనియర్ కళాశాల, అమృత ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో ప్రిన్సిపాల్ అడపా గోపి, పాఠశాలల్లో పీఎంసీ చైర్మన్లు, పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండలాధ్యక్షుడు అరిగెల నానాజీ, వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ గెడ్డం సంపదరావు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, కూటమి నాయకులు గుత్తాల సుభాష్‌చంద్రరావు, ఆకుల సూర్యనారాయణమూర్తి, చిక్కం భీముడు, మద్దింశెట్టి సీతారామస్వామి, నాగులపల్లి రాజు, పెయ్యల దుర్గారావు, గాలిదేవర సురేష్, సలాది శ్రీనివాసరావు, చిక్కం వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం, (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. మురమళ్ళ పంచాయతీ, జడ్పీ హైస్కూల్ వద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయపతాకాలను ఆవిష్కరించారు. గుత్తెనదీవి సాయిరాం విద్యానికేతన్ వద్ద కరస్పాండెంట్ సలాది శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మురమళ్ళ శ్రీసాయి పబ్లిక్ స్కూల్ వద్ద డాక్టర్ సత్యనారాయణరాజు, మురమళ్ళ శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ వద్ద కరస్పాండెంట్ గోకవరపు వెంకటరాజు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చిక్కాల విజయశ్రీ, పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ రవీంద్రబాబు జాతీయపతాకాలను ఆవిష్కరించారు. ఆయాకార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, నాయకులు గుత్తుల సాయి, సాగిరాజు సూరిబాబురాజు, దాట్ల పృథ్వీ, కాకర్లపూడి రాజేష్, రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, నీటిసంఘం అధ్యక్షుడు రాయపురెడ్డి స్వామినాయుడు, మద్దిరెడ్డి కుమార్, ఏలూరి మూర్తి, ఎంపీడీవో జీవీఎస్ శర్మ, పెంట రవిప్రసాద్, చోడిశెట్టి నాగబాబు, చిక్కాల శ్రీనివాస్, గంజా సుధాకర్ పాల్గొన్నారు.

కాట్రేనికోన, (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కోలాటి సత్యవతి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎంవీఎస్ లక్ష్మి, ఎలక్ట్రికల్ కార్యాలయం వద్ద ఏఈ ఎం.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు గంటి వెంకటసుధాకర్, చెల్లి సురేష్, వంకా ఏడుకొండలు, చొల్లంగి శ్రీలక్ష్మి, గుత్తుల నాగవెంకటసత్యనారాయణమూర్తి, రంబాలరమేష్, కముజు వెంకటలక్ష్మి, సీహెచ్‌వెంకటలక్ష్మి, ఓలేటి మంగాదేవి, మల్లాడి ఏడుకొండలు, మల్లాడి వీరబాబ్జి, దంతులూరి సీతారామరాజు, నాతి అలివేలు జాతీయపతాకాలను ఆవిష్కరించారు.

యానాం, (ఆంధ్రజ్యోతి): స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడా ప్రాంగణంలో ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి ఆధ్యక్షతన జరిగిన స్వాతంత్ర్యం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పుదుచ్చేరి ప్రజాపనుల శాఖ మంత్రి కె.లక్ష్మీనారాయణన్ హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్, ఎస్పీ చింతా కోదండరామ్‌లు హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసులు, విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శాం తి కపోతాలను, మువ్వన్నెల బెలూన్స్ గాలిలోకి ఎగురవేశారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మీనారాయణన్ ప్రసంగించారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, చిన్నారుల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. పరిపాలనాధికారి కార్యాలయంలో ఇచ్చిన తేనేటి విందులో పరిపాలనాధికారి మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్, ఎస్పీ చింతా కోదండరామ్ హాజరయ్యారు. యానాంజవహర్ మినీ బాలభవన్, జవహర్ నవోదాయ విద్యాలయం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అతిథులు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు.

మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి): ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే దేశ స్వాతంత్ర్యమని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం దినోత్సవాన్ని పురస్కరించుకుని వాడవాడలా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. నగరం ఏఎంసీ వద్ద ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కుసుమ వనజాకుమారి, లూటుకుర్రులో జడ్పీటీసీ కసిరెడ్డి అంజిబాబు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సునీల్‌కుమార్, పాఠశాలల వద్ద విద్యా కమిటీ చైర్మన్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. నగరం ఏఎంసీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పెనుమాల లక్ష్మి, సర్పంచ్‌లు జాలెం రమణకుమారి, గుబ్బల దుర్గ, నాయకులు మొల్లేటి శ్రీనివాస్, జాలెం శ్రీనివాసరాజా, బోనం బాబు, మద్దాల తమ్మన్న, ఏఎంసీ సెక్రటరి ప్రదీప్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం, (ఆంధ్రజ్యోతి): అల్లవరం మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. అల్లవరం మండల పరిషత్ వద్ద ఎంపీపీ యిళ్ల శేషగిరిరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో బి.లక్ష్మణరావు, ముత్యాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అల్లవరం హైస్కూలు వద్ద జెండా ఆవిష్కరణలో చైర్మన్ డాక్టర్ బసవా వరహాలు, బంగిగుప్తాపు పాండురంగ, కంకిపాటి గోపాలకృష్ణ, హెచ్ఎం ఎన్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అల్లవరం బీవీసీ అక్షర్ ఇంటర్నేషనల్ స్కూలు వద్ద జెండా ఆవిష్కరణలో ఎండీ బోనం విజయలక్ష్మి, బోనం కృష్ణసతీష్, డైరెక్టర్ బండి గుప్తాపు పాండురంగ, ప్రిన్సిపాల్ సుమిత పాల్గొన్నారు. గోడిలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ జెండా ఆవిష్కరణ చేశారు. బెండమూర్లంకలో బీజేపీ ప్రముఖుడు యాళ్ల దొరబాబు, సర్పంచ్ బర్రే సీతారత్నం, కుప్పాల దొరబాబు, గిడుగు భాస్కరరావు, సొసైటీ అధ్యక్షుడు లింగం చిన్నీ పాల్గొన్నారు. బోడసకుర్రు, దేవగుప్తం, తుమ్మలపల్లి, కోడూరుపాడు గ్రామాల్లో సర్పంచ్‌లు రొక్కాల విజయలక్ష్మి, సాధనాల వెంకట్రావు, వడ్డి సుబాషిణి, నడింపల్లి సుబ్బరాజు పాల్గొన్నారు.

మలికిపురం, (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యం వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. రామరాజులంక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ జెండా ఎగురవేశారు. ఆనాటి మహనీయుల త్యాగాలతో పొందిన స్వాతంత్ర్యాన్ని మనమంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు. పలు పాఠశాలల్లో వివిధ వేషధారణలతో విద్యార్థులు అలరించారు. జాతీయ నాయకులు అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్, భరతమాత తదితర వేషాలతో విద్యార్థులు స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని చాటారు.

అయినవిల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలో వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు కొనియాడారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మటపర్తి నాగవిజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అయినవిల్లి సిద్ధివినాయకుని ఆలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

అంతర్వేది, (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తహశీల్దార్, మండలపరిషత్, పోలీసు, విద్యుత్, విద్యాశాఖ, మూడు పీహెచ్‌సీ కేంద్రాలు వద్ద మండల అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఆవిష్కరణలు చేశారు. పదహారు పంచాయతీ కార్యాలయాలు, సచివాలయాలు, ప్రధాన కూడళ్లలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు జాతీయ జెండా ఆవిష్కరణలు చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి పలువురు స్వాతంత్ర్య దినోత్సవం గురించి ప్రసంగించారు. అంతర్వేదిశ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. మెరైన్ పోలీసుస్టేషన్, ఇటీవల నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ చైర్మన్లు పతాకావిష్కరణలు చేశారు. హార్బరులో జెండా ఆవిష్కరణ వేడుకలు జరిగాయి. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రాజోలు, (ఆంధ్రజ్యోతి): మండలంలో ఆయా గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజోలులో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట పాఠశాలలు, కళాశాలల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాటిపాక ఇరిగేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సెక్షన్ కార్యాలయంలో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు. రాజోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కడలిశ్రీదుర్గ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమాల్లో ఎంపీడీవో కె.వెంకటేశ్వరరావు, చాగంటి స్వామి, కడలి మోహన్, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇస్మాయిల్, న్యాయవాది యాలంగి రమేష్, సోమిశెట్టి ప్రకాష్ పాల్గొన్నారు.




యానాంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి లక్ష్మీనారాయణన్, అమలాపురం: కామనగరువు ఆదిత్య విద్యార్థులు భారతదేశం ఆకారంలో ప్రదర్శన

యానాం సమస్యల పరిష్కారానికి చర్యలు

యానాం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): యానాం నియోజవర్గంలోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రజాపనుల శాఖ మంత్రి కె.లక్ష్మీనారాయణన్ అన్నారు. స్వాతంత్ర్యం వేడుకల్లో పాల్గొనేందుకు మంత్రి యానాం వచ్చారు. శుక్రవారం ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అధ్యక్షతన తన స్వగృహంలో నాయకులు, కార్యకర్తలు, తదితర లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ యానాంలోని సమస్యలను ఎప్పటికప్పుడు మల్లాడి కృష్ణారావు సీఎం రంగసామి దృష్టికి తీసుకురావడంతో పాటు వాటిని అంచెలంచెలుగా పరిష్కారం చేస్తున్నారన్నారు. ఓఎన్జీసీ నుంచి రావాల్సిన పరిహారం త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు అందుతాయన్నారు. ఈసందర్భంగా మల్లాడితో పాటు పలువురు నాయకులు మంత్రిని సత్కరించారు.

గాజుల గౌరీదేవిగా దర్శనం



అమలాపురం రూరల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఈదరపల్లిలోని శ్రీదుర్గాభవానీ అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక జట్టు కార్మికుల ఆధ్వర్యంలో అమ్మవారిని గాజుల గౌరీదేవిగా ప్రత్యేకంగా అలంకరించారు. గాజుల గౌరీదేవిని దర్శనం చేసుకునేందుకు మహిళలు బారులు తీరారు.

భరతమాతగా మావుళ్ళమ్మ



కాట్రేనికోన, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కాట్రేనికోన మావుళ్ళమ్మతల్లి భరతమాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆణివిళ్ళ పణికాంత్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆణివిళ్ళ సాయిబాబా ఆలయ ఆవరణలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

భరతమాతగా సత్తెమ్మతల్లి



ముమ్మిడివరం, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీహెచ్ గున్నేపల్లిలోని సత్తెమ్మతల్లి అమ్మవారిని భరతమాతగా అలంకరించారు. పూజలు జరిపించి దేశభక్తిని చాటుకున్నారు. ముమ్మిడివరంలోని శ్రీఉమా సూరేశ్వరస్వామిని త్రివర్ణ పతకా అలంకరణ చేశారు.

మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం





ముమ్మిడివరం, పి.గన్నవరం, రాజోలులలో ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు దాట్ల బుచ్చిబాబు, గిడ్డి సత్యనారాయణ, దేవ వరప్రసాద్

ముమ్మిడివరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. స్త్రీశక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఎమ్మెల్యే బుచ్చిబాబు స్థానిక విష్ణాలయం సెంటర్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే జెండాఊపి బస్సును ప్రారంభించి స్వయంగా మహిళలకు ఉచిత ప్రయాణ టిక్కెట్లను కొట్టించి వారితో కూర్చుని కొంత దూరం ప్రయాణం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, నాయకులు చెల్లి అశోక్, గుత్తుల సాయి, ఓగూరి భాగ్యశ్రీ, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు,అర్థాని శ్రీనివాసరావు, పొద్దోకు నారాయణరావు, దూళిపూడి బాబీ, టేకుమూడి లక్ష్మణరావు, గుద్దటి జమి, మద్దింశెట్టి పురుషోత్తం, ములపర్తి బాలకృష్ణ, దాట్ల బాబు, సాగి సూరిబాబురాజు చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి, యాళ్ల ఉదయ్, నడింపల్లి సుబ్బరాజు, విళ్ల వీరాస్వామినాయుడు, ముత్యాల జయలక్ష్మి, మాదాల బుజ్జి, సాకా సీతాదేవి, కురసాల శివబాబు పాల్గొన్నారు.

'సూపర్‌సిక్స్' సూపర్‌హిట్

ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

పి.గన్నవరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు సూపర్‌హిట్ అయ్యాయని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరం సెంటర్‌లో స్త్రీశక్తి పథకాన్ని ఆయన ప్రారంభించారు. పి.గన్నవరం త్రీరోడ్ సెంటర్ నుంచి పోతవరం వరకు మహిళలతో ఎమ్మెల్యే బస్సు ప్రయాణం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ నామన రాంబాబు, బీజేపీ నాయకులు చీకురమిల్లి వెంకటేశ్వరరావు, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచ్‌లు బొండాడ నాగమణి, పత్తిపాటి ఉమామహేశ్వరి, నాగాబత్తుల శాంతకుమారి, నగరం మార్కెట్ కమిటీ చైర్మన్ పెనుమాల లక్ష్మి, చుట్టుగుళ్ల దుర్గావతి, ఆదిమూలం వెంకటరమణ పాల్గొన్నారు.

మహిళా అభ్యుదయానికి పెద్దపీట

రాజోలు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మహిళా అభ్యుదయానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలు ఆర్టీసీ బస్సు కాంప్లెక్సు ఆవరణలో స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఏ వేమా, సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెదకాపు, ఆర్టీసీ డీఎం పి.ధనమ్మ, ఆర్టీసీ సిబ్బంది, ఎంపీపీలు కడలి శ్రీదుర్గ, మేడిచర్ల సత్యవేణి, చాగంటి స్వామి, వైస్ఎంపీపీ యింటిపల్లి ఆనందరాజు, దిరిశాల బాలాజీ, పినిశెట్టి బుజ్జి, సొసైటీ చైర్‌పర్సన్లు కసుకుర్తి త్రినాథస్వామి, పిప్పళ్ల రాంబాబు, సర్పంచ్ రేవు జ్యోతి, బందెల పద్మ పాల్గొన్నారు.

జాతీయ జెండాతో ర్యాలీ

అంబాజీపేట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పుల్లేటికుర్రులో రూరల్ డెవలప్‌మెంట్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 200 మీటర్ల జాతీయ జెండాతో గ్రామంలో విద్యార్థులు, గ్రామస్తులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జల్లి బాలరాజు, ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

200 అడుగుల జెండాతో ప్రదర్శన

ఐ.పోలవరం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): 79వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మురమళ్ల శ్రీ శాంతినికేతన్ విద్యార్థులు 200అడుగుల జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ గోకవరపు వెంకటరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

అమలాపురంరూరల్, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి):బండారులంక బిళ్లవారి వీధిలో వేంచేసి ఉన్న శ్రీపద్మావతి అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శుక్రవారం శ్రీశ్రీనివాసా బాలమిత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాసం పురస్కరించుకుని వందలాది మంది మహిళలు సామూహిక లక్ష కుంకుమార్చన నిర్వహించారు. బీరక భీమేశ్వరరావు అర్చకత్వంలో జరిగిన పూజాకార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు పూజా సామగ్రిని ఉచితంగా అందజేశారు. స్వామి-అమ్మవార్లను ప్రత్యేక వేదికపై ఉంచి అలంకరించారు. అన్నప్రసాద వితరణ నిర్వహించారు.దేవాంగ సంక్షేమ సంఘంరాష్ట్ర అధ్యక్షుడు ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, ఉప్పుగంటి భాస్కరరావు, బాలమిత్రసంఘం ప్రతినిధులు చింతపట్ల బాబుపాల్గొన్నారు.

మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి): అప్పనపల్లి గ్రామదేవత మహాలక్ష్మమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సాముహిక వరలక్ష్మి వ్రతాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సుఖ సంతోషాలు, దీర్ఘసుమంగళి యోగం, అష్టఐశ్వర్యాలు సిద్ధించాలని కోరుతూ వ్రతాలను ఆచరించారు. శుక్రవారం కావడంతో వ్రతంలో పాల్గొన్న మహిళలకు ఆలయ కమిటీ సభ్యులు ఉచితంగా రూపు, పూజాసామగ్రి అందించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్వేది, (ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వేంచేసిఉన్న శ్రీరాజ్యలక్ష్మి తాయారమ్మవారి ఆలయం వద్ద సామూహిక వరలక్ష్మీ కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాలనుంచి వచ్చిన మహిళలకు ఆలయసిబ్బంది ఉచితంగాపూజాసామగ్రిని అందించారు. అర్చకులు అమ్మవారికి పూజలు, కుంకుమార్చన నిర్వహించి భక్తులతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు.స్వామిదర్శనం తర్వాత భక్తులు నిత్యాన్నదానంలో ప్రసాదంస్వీకరించారు.

గత వైసీపీ ప్రభుత్వంలో దగా, మోసాలే!

● మండపేటలో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

మండపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలనలో అంతా దగా, మోసాలేనని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, యువనేత లోకేష్‌కే దక్కుతోందన్నారు. గతంలో చంద్రబాబు పాదయాత్ర చేస్తున్న సమయంలో కోనసీమ జిల్లా ఆలమూరులో ఆర్టీసీ బస్సెక్కి మహిళలతో మాట్లాడి వారి అభిప్రా యాలను పరిగణలోకి తీసుకుని ఇప్పుడు ఆ పథకాన్ని అమలు చేశారన్నారు. స్త్రీశక్తి పథకం కింది ఉచితంగా మహిళలకు బస్సు సౌకర్యాన్ని శుక్రవారం ఎమ్మెల్యే వేగుళ్ల మండపేట బస్టాండ్‌లో కూటమి నేతలు, అధికారులతో కలిసి ప్రారంభించారు. తొలుత ఆయన బస్సుకు పూజలు చేశారు. అనంతరం బస్సు ఎక్కి రాజారత్నబైపాస్ రోడ్డుమీదుగా కేపీరోడ్డు నుంచి కలువపువ్వు సెంటర్ వరకు ప్రయాణించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కె.సాయిబాబా, మల్లిపూడి గణేష్, ఎన్‌వీ రెడ్డి, తూర్పుకాపు కార్పొ రేషన్ డైరెక్టర్ గడి సత్యవతి రాంబాబు, కౌన్సిలర్లు కాళ్లకూరి స్వరాజ్య భవాని, చింతలపూడి దుర్గ, కొవ్వాడ బేబి, తదితరులు పాల్గొన్నారు.


ఉచిత బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల, తదితరులు

వినాయక చవితి వేడుకలకు పందిరిరాట పూజలు

రాయవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సోమేశ్వరం శాకావారి వీధి కుచేల్ నగర్‌లో మహాగణపతి నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి శుక్రవారం పందిరాట పూజలు చేశారు. గ్రామానికి చెందిన శాకా శ్రీను దంపతులు, గ్రామపెద్దల చేతులమీదుగా ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. దడ్డు ముత్యాలు, దూళిపూడి వీరబాబు, దడ్డు శ్రీను, కసిరెడ్డి శంకరరావు, బొర్రా వెంకటరమణ, శాకా దుర్గా శ్రీనివాస్, శాకా సుభాష్, సూర్య ప్రదీప్, వివేక్ , గ్రామస్థులు పాల్గొన్నారు.


సోమేశ్వరంలో పూజలు చేస్తున్న దృశ్యం

ఆలయానికి రూ. 25 వేలు విరాళం


పసలపూడిలో విరాళం అందజేస్తున్న దాత చైతన్య రాజబాబు

రాయవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పసలపూడికి చెందిన పారిశ్రామికవేత్త చైతన్య రాజబాబు స్థానిక పోతురాజు స్వామి ఆలయానికి రూ. 25 వేల విరాళాన్ని శుక్రవారం అందజేశారు. ఆయన చేతులమీదుగా నాయీబ్రాహ్మణుల సేవాసంఘం ప్రతినిధులకు నగదును అందజేశారు. ఆలయానికి దాతల చేయూతనివ్వడం అభినందనీయమని నాయీబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కొనియాడారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

రాయవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): చెల్లూరు పోలేరమ్మ వారి ఆలయం జీర్ణదశకు చేరడంలో ఆలయం పునర్నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ పాల్గొని పూజలు చేశారు. రూ. కోటి 50 లక్షల అంచనా వ్యయంతో పనులు చేపడుతున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


చెల్లూరులో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

'విద్యతోనే ఉన్నత స్థాయికి'

అల్లవరం ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే ఉన్నతస్థాయికి చేరుకోవచ్చునని ఐపీఎస్ అధికారి మోకా సత్తిబాబు అన్నారు. శుక్రవారం ఓడలరేవులో ఇటీవల కానిస్టేబుల్‌గా ఎంపికైన కొల్లుజనార్దనరావును ఆయన దుశ్శాలువాతో కప్పి సన్మానించారు. సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ, ఉమామహేశ్వరరావు, కొల్లు విష్ణుమూర్తి పాల్గొన్నారు.

ఘనంగా పంద్రాగస్టు

● హాజరైన ఎమ్మెల్యే వేగుళ్ల, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు


మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల, చైర్‌పర్సన్ పతివాడ , కమిషనర్, తదితరులు

మండపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. పట్టణ మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చైర్‌పర్సన్‌తో కలిసి జాతీయజెండాను ఆవిష్కరించారు. అలాగే మండపేట రూరల్‌లోనూ పలు చోట్ల జెండాను ఎగురవేశారు. మండపే టలో ఎమ్మెల్యే వేగుళ్లతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, కమిషనర్ టీవీ రంగారావు, డీఈఇ శ్రీనివాస్, కౌన్సిలర్‌లు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ తేజేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ ఉండమట్ల వాసు, పట్టణ పోలీసుస్టేషన్, ఫైర్‌స్టేషన్, ఎంవీఐ కార్యాలయం, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వద్ద కార్యక్రమం జరిగింది. ఆలమూరు తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనం వద్ద అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ, కార్యదర్శి, సత్తి వీరవెంకట సత్యనారాయణరెడ్డి, ట్రెజరర్ కంచర్ల చినవీరభద్రరావు జెండా వందనం చేశారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకున్నారు.

● స్థానిక కలవపువ్వు సెంటరులోని జామీయామసీదు వద్ద ముస్లింసోదరులు జాతీయజెండాను ఎగురవేశారు.

కె.గంగవరం: మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పంపన నాగమణి, జడ్పీటీసీ ఓబిళిసేని శ్రీవరలక్ష్మి, ఎంపీడీవో ఎన్. శ్రీనివాసు, ఎంఈవో ఏ. నాగరాజు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ శ్రీరామ్‌ప్రసాద్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ ఎస్‌కే జానీబాషా, కోటిపల్లి ఇరిగేషన్ కార్యాలయం వద్ద డీసీ దాట్ల విజయగోపాల్‌రాజు, ఈఈ వీవీ రామకృష్ణ, నీటి సంఘాల అధ్యక్షులు ములకల విశ్వేశ్వరరావు, ఆచంట శ్రీను, తాడాల లోవరాజు, కొరమాటి జానకిరామయ్య, గోపు సతీష్ జెండాలను ఆవిష్కరించారు. అలాగే ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామసర్పంచ్‌లు, పాఠశాలల వద్ద ఎస్‌ఎంసీ చైర్మన్‌లు, సొసైటీల వద్ద త్రిసభ్య కమిటీ చైర్మన్‌లు జెండా వందనాలు చేశారు.

కపిలేశ్వరపురం: మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో జి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ శ్రీనివాస్, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సాకా శ్రీనివాస్, సహకార సొసైటీ వద్ద చైర్మెన్ దూలం శ్రీనివాస్, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో ఏ. గజలక్ష్మి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే ఐకేపీ భవనం వద్ద ఏపీఎం కృష్ణకుమారి, అంగర పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై హరీష్‌కుమార్, స్థానిక సీహెచ్‌సీ, అచ్యుతాపురం పీహెచ్‌సీల వద్ద డా. దుర్గాదేవి, డా. కుమారి, మండల పాస్టర్స్ ఫెలోషిప్ భవనం వద్ద రెవ. రూబెన్ ఆధ్వర్యంలో కార్యదర్శి నానిబాబు జాతీయ పతాకాలను ఆవిష్కరించి జెండా వందనం చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. పాఠశాలల వద్ద ఎస్‌ఎంసీ చైర్మన్లు, పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, సహకార సొసైటీల వద్ద ఆయా చైర్మెన్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించి జెం డా వందనం చేసారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంఈవోలు తాతారావు, విజయ్‌కుమార్, కార్యదర్శులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఆయా గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.


కోటిపల్లి ఇరిగేషన్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న డీసీ, నీటి సంఘం అధ్యక్షులు, ఇరిగేషన్ సిబ్బంది

రాయవరం: మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ సురేష్‌బాబు, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ ఎం.రామారావు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఐవీ శెట్టి జెండాలను ఎగురవేశారు. అలాగే 12 గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, బ్యాంక్‌ల్లోనూ జెండాను ఎగురవేశారు. రాయవరం భాష్యం స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ పట్నాల శ్రీనివాసగుప్తా ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. శ్రీరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద హెచ్‌ఎం వి.శాంతి సునీత ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వెదురుపాక హైస్కూల్ వద్ద కాపు యూనిటీ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఘనంగా శ్రావణ మాస పూజలు


ద్వారపూడిలో వెండిచీర అలంకరణలో బంగారమ్మతల్లి

మండపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణం, రూరల్లోని పలు దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. దీంతో అమ్మవారి దేవాలయాలు కిటకిటలాడాయి. ద్వారపూడి బంగారమ్మ వెండిచీరలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. అయ్యప్పస్వామి ఆలయంలో కనకదుర్గకు ప్రత్యేక కుంకుమపూజలు నిర్వహించారు.

కె.గంగవరం: మండలంలో శుక్రవారం వరలక్ష్మీదేవి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. కోట- కోటిపల్లి రహదారిలో ఉన్న ధాన్యలక్ష్మీ అమ్మవారి ఆలయం, కోటిపల్లి ముత్యాలమ్మవారి ఆలయం వద్ద మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేశారు.

కపిలేశ్వరపురం: శ్రావణమాసం నాల్గో శుక్రవారం మండలంలోని పలుగ్రామాల్లో వరలక్ష్మీదేవీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అనంతరం అధిక సంఖ్యలో మహిళలు ఆలయాలను సందర్శించి అమ్మవార్లను దర్శించుకుని పూజలు జరిపి కోరిన కోర్కెలు తీర్చాలంటూ, దీర్ఘసుమంగళిగా వర్ధిల్లాలంటూ వేడుకున్నారు.

రాయవరం: వెదురుపాక విజయదుర్గా పీఠంలో శ్రావణమాసం నాల్గో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు ఆధ్వర్యంలో విజయదుర్గా అమ్మవారికి వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహిళలచే సామూహిక కుంకుమ పూజలు చేయించారు. అలాగే పార్వతీ సమేత రాజరాజేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడు విలపర్తి ఫణిధరశర్మ, శశిధరశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకాలు, అర్చనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.


ఆలయంలో సామూహిక వరలక్ష్మీదేవి వ్రతాలు చేస్తున్న మహిళలు


కపిలేశ్వరపురంలో..

నేటి నుంచి వార్షికోత్సవాలు

వెదురుపాక విజయదుర్గా పీఠం 53వ వార్షికోత్సవ వేడుకలు శనివారం నుంచి ప్రారంభం కానున్నట్టు పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు తెలిపారు.


మంత్రి సుభాష్, కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న వరప్రసాద్

మండపేట మండలం పాలతోడు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కే.వరప్రసాద్‌కు జిల్లా ఉత్తమ ఉద్యోగి పురస్కారానికి ఎంపికయ్యాడు. అమలాపురంలో శుక్రవారం జరిగిన పంద్రాగస్టు కార్యక్రమంలో భాగంగా మంత్రి సుభాష్, కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నాడు.

- మండపేట, ఆంధ్రజ్యోతి

మువ్వన్నెల రెపరెపలు

» ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
» జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు
» ఆకట్టుకున్న సాంస్కృతి ప్రదర్శనలు
» విద్యార్థులకు బహుమతుల ప్రదానం


వాడపాలెం హైస్కూల్లో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే బండారు

కొత్తపేట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఎదురించి పోరాడిన ఎందరో వీరుల త్యాగఫలం మనకు స్వాతంత్ర్యంగా సిద్ధించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాడపాలెంలో ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే కొత్తపేట పంచాయతీ సర్పంచ్ బూసి జయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కొత్తపేట ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో శ్రీకర్, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ సుంకర మురళీమోహన్, తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు వై.రాంబాబు, మండల పరిషత్ కార్యాలయ వద్ద ఎంపీపీ మార్గాన గంగాధర్, అలాగే ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో బూసి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, ఉపసర్పంచ్ విళ్ళ మారుతీప్రసాద్, పాలూరి సత్యానందం, బీర ఇసాక్, యల్లమల్లి జగన్మోహన్, త్సామా బాబు, బండారు బుల్లితాత తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం: రావులపాలెంలో అరటి మార్కెట్‌యార్డు వద్ద ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జా తీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అలాగే స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద పార్టీ జిల్లా అధ్య క్షుడు చిర్ల జగ్గిరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలోను స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. గ్రామ పంచాయతీల వద్ద సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

రామచంద్రపురం(ద్రాక్షారామ): రామచంద్రపురంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో దేవరకొండ అఖిల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే 13వ జిల్లా అదనపు, సెషన్స్ కోర్టు వద్ద సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ మెజిస్ట్రేట్ నాగేశ్వరరావు నాయక్, బార్ అసోసియేషన్ కార్యకవర్గం పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అంబటి భవానీ జాతీయపతాకావిష్కరణ చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ రాజు, వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, ఎంపీడీవో పద్మజ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు. డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ రఘువీర్, రామచంద్రపురం స్టేషన్ వద్ద సీఐ ఎం.వెంకటనారాయణ, మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద అధ్యక్షురాలు సూర్యకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద ఏఎంసీ మాజీ చైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, వైసీపీ కార్యాలయం వద్ద పిల్లి సుభాష్ చంద్రబోస్ జెండా వందనం చేశారు.


ఆర్డీవో కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్డీవో అఖిల

ఆలమూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కేజే ప్రకాష్‌బాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ జి.నరేష్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ ఐడీ నాగేశ్వరరావుతోపాటు పలు కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ నాతి లావణ్య,ఎంఈవో అప్పాజీ, శ్రీసిద్ధార్థ హైస్కూల్లో డైరెక్టర్ కె.ముల్లారావు జెండా ఆవిష్కరణ చేశారు. పినపళ్ల కృష్ణప్రభాష్ పేపరు మిల్లులో ఎండీ వంక సత్యనారాయణ, డైరెక్టర్ వల్లూరి వెంకట్రావు, సర్పంచ్ సంగీత సుభాష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గొడుగులు, విద్యా పరికరాలు అందించారు. మండలంలోని పంచాయతీల వద్ద సర్పంచ్‌లు, సహకార సంఘాల వద్ద త్రిసభ్య కమిటీ చైర్మన్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఆత్రేయపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కుండా అన్నపూర్ణ, మహాత్మాగాంధీ విద్యాసంస్థల్లో కరస్పాండెంట్ పీఎస్ రాజు, టీడీపీ కార్యాలయం వద్ద మండలాధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు,తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు రాజేశ్వరరావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ రాము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మెర్లపాలెం, నార్కెడిమిల్లి, బొబ్బర్లంక పంచాయతీ వద్ద మెర్ల రాము, పాలా నాగేశ్వరరావు, నరాలశెట్టి సుబ్బలక్ష్మి, జుజ్జవరపు శ్యామల, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచారు.


పినపళ్లలో స్వాతంత్ర్య వేడుకల దృశ్యం

మహిళల భద్రతే ధ్యేయం

రామచంద్రపురం(ద్రాక్షారామ),ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): మహిళల భద్రత, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.శుక్రవారం సాయంత్రం రామచంద్రపురం డిపోలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఆయన ప్రారంభించారు. రామచంద్రపురం-యానం బస్సును జెండా ఊపారు. అనంతరం మహిళలతో కలసి మంత్రి సుభాష్, ఆర్డీవో అఖిల తాళ్లపొలం వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం అన్నారు. ఇది సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, దీపం పథకం క్రింద ఉచిత సిలెండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేశామన్నారు. మహిళా భద్రతకు, సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.4,332 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్రంలో 1.50 లక్షల మంది మహిళలకు కుట్టుమిషన్లు శిక్షణా, పంపిణీ చేపట్టామన్నారు. 1.43 లక్షల మందికి మహిళలకు రూ.1,876 కోట్ల లింకేజీ రుణాలు అందజేసి వారి ఆర్థిక పరిపుష్టికి చేయూతనిచ్చామన్నారు. మహిళలకు ఉపాధి కల్పించేందుకు 24 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందన్నారు. స్త్రీశక్తి ఉచిత బస్సు పథకానికి ఏడాదికి రూ.1,942 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. ఆధార్, ఓటరు కార్డు, రేషన్‌కార్డు వంటి గుర్తింపు కార్డులు చూపి కేటాయించిన బస్సులో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చున్నారు.ట్రాన్స్‌జెండర్లు కూడా ప్రయాణించవచ్చున్నారు. కార్యక్రమంలో డిపో మేనేజరు భాస్కరరావు, సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టరు రవికుమార్, డిప్యూటీ సూపరిండెంట్ చంద్రశేఖర్, ఏజీపీ లకాని పద్మకమలకుమారి, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, టీడీపీ మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మీ, వైట్ల గజలక్ష్మీ, బళ్ల లక్ష్మీ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభోత్సవంలో మంత్రి సుభాష్

రావులపాలెం: రావులపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఉచిత బస్సు పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో శ్రీకర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కూటమి నాయకులతో కలిసి జెండా ఊపి బస్సు ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఆ సమయంలో కండక్టర్ అవతారమెత్తి మహిళలకు ఉచిత టిక్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక పురోభివృద్ధి కలిగించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

వెంకన్న ఆలయానికి బ్యాటరీ కార్లు

ఆత్రేయపురం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి వివిధ రాష్ట్రాల నుంచి భక్తుల తాకిడి అధికంగా ఉంది. దివ్యాంగులు, వృద్ధులను ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చే విధంగా బ్యాటరీ కార్లను తిరుమల తరహాలో ప్రణాళిక రూపొందించారు. ఆత్రేయపురం మండలం మెర్లపాలేనికి చెందిన జేఎస్ఎన్ రాజు కనస్ట్రక్షన్ అధినేతలు జంపన సూర్యనారాయణరాజు, పుల్లంరాజు రూ.12 లక్షలతో సమకూర్చిన బ్యాటరీ కార్లను శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరువీధుల్లో ఎమ్మెల్యే బండారు కారు డ్రైవింగ్ చేశారు. అనంతరం దాతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్లను వృద్ధులు, దివ్యాంగులు, చిన్నారులకు ఉపయోగించేలా చర్యలు చేపడుతున్నట్టు ఆలయ ఈవో తెలిపారు. కార్యక్రమంలో బండారు సంజీవ్, టీడీపీ మండలాధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు, ముదునూరి వెంకట్రాజు, ముదునూరి వెంకట్రాజు, లింగరాజు, సుబ్బారెడ్డి, వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మెర్లపాలెం దాతల ఔదార్యం

విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ


ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న శ్రీహరి

ద్రాక్షారామ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం ఓదూరు మోడల్ పాఠశాలలో విద్యార్థులకు విశ్రాంత హెచ్ ఎం నేలపాటి శ్రీహరి ఆయన తల్లిదండ్రుల పేరిట రూ.30 వేలు ఉపకార వేతనాలు అందజేశారు. అలాగే విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. పాఠశాలకు బీరువా బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం. కె.నాగవేణి, సర్పంచ్ వింజుమళ్ల విమలకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

ఆలమూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతలూరు నూకాంబికా ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవదాయ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి చింతలూరుతోపాటు పలు గ్రామాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి వ్రతాల్లో పాల్గొన్నారు. పూజా సామగ్రిని దేవస్థానం కల్పించింది. పురోహితులు వ్రతాన్ని జరిపించారు. అనంతరం భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వ్రతాల ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి వుండవల్లి వీర్రాజు చౌదరి,జేఏ పవన్‌కుమార్, ఆలయ కమిటీ నాయకులు పర్యవేక్షించారు.

ఆలయాల్లో మహిళల పూజలు

రావులపాలెం: మండలంలోని ఈతకోట పంచాయతీ జాతీయ రహదారి చెంతనున్న కనకదుర్గమ్మ ఆలయంలో సామూహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహించారు. ఆలయార్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు చేయించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

